ప్రజాశక్తి

శనివారం 27 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

జమ్మలమడక బ్రిడ్జిపై నుండి పారుతున్న చంద్రవంక

జోరువానతో జలమయం

- వాగులు పొంగి బ్రిడ్జీలపై నుండి నీరు
- రాకపోకలకు అంతరాయం
- విరిగిపడిన కొండచరియలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్, విజయపురిసౌత్

మాచర్ల పరిసర ప్రాంతాల్లోని గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకూ ఎడతెరిపి లేని వానతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ఇటీవల వర్షాలకు తోడు శుక్ర, శని వారాల్లో వానకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే మాచర్ల పెద్ద చెరువు నిండి అలుగు పారుతోంది. 13వ వార్డు, సుద్దగుంతల ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై పారుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. జమ్మలమడక బ్రిడ్జిపై నుండి చంద్రవంక వాగు ఉధృతి కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ పోకుండా పోలీసులు, రెవెన్యూ

సాగర్ నూతన బ్రిడ్జి సమీపంలో విరిగిపడిన కొండ చరియలు

సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. జమ్మలమడక, లింగాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అజాద్ నగర్‌కు వెళ్లే బ్రిడ్జి పైనుండి కూడా చంద్రవంక వాగు ఉధృతంగా ▶ 2లో

నేడు గుర్రం జాషువా జయంతి సభ

తెలకపల్లి రవికి జాషువా కవితా పురస్కారం



ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేట 2/7లోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్న జాషువా జయంతి సభను జయప్రదం చేయాలని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎన్.భావనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సభలో ప్రముఖ పాత్రికేయులు, విశ్లేషకులు తెలకపల్లి రవికి జాషువా కవితా పురస్కారం-2025 అందచేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగే సభలో మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్. శర్మ పురస్కార ప్రదానం చేస్తారని, ఏసీ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ముత్యం ప్రసంగిస్తారని తెలిపారు.

తాగునీటి సరఫరాపై పర్యవేక్షణ పెరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

తక్కెళ్లపాడు వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్, స్తంభాలగరువులోని వాటర్ ట్యాంక్‌లను కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఫిల్టరేషన్ ప్లాంట్లో నీటిని శుద్ధి చేస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్తంభాలగరువు వాటర్ ట్యాంక్ పైవరకు అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. పాత వాటర్ ట్యాంకుపై మూత లేకపోవడం వంటి సమస్యలను మంత్రి పరిశీలించి అధికారులను వివరణ అడిగారు. ఇటీవల నిర్మించిన వాటర్ ట్యాంకుకు గల ఇనుప మెష్‌లను మరమ్మతులు చేయించి పక్షులు వెళ్లకుండా, పడిచనిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించి, మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాల వల్ల డయేరియా వ్యాపించిందన్నారు. గుంటూరుకు పైప్‌లైన్ ద్వారా, గుంటూరు ఛానల్ ద్వారా నీటి సరఫరా అవుతోందన్నారు. పైప్‌లైన్ సరఫరాలో డ్రైనేజ్ వాటర్ లీక్ అవ్వడం ద్వారాగానీ, గుంటూరు ఛానల్ ద్వారా కలుషితం జరగటం వలన సమస్య వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ట్రీట్మెంట్ ప్లాంట్లను, వాటర్ ట్యాంకులను పరిశీలించామని, కొన్ని మరమ్మతులు చేయాల్సి ఉందని, రూ.15 కోట్లతో రిజర్వాయర్ ఆధునీకరణ చేపడతామని చెప్పారు. రిజర్వాయర్ వద్ద సీసీటీవీలు ఏర్పాటు చేసి అక్కడ పనిచేసే వారిని పర్యవేక్షించాలన్నారు. మూతలు లేని ట్యాంకులకు మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. పైప్‌లు లీకేజి ఏర్పడినప్పుడు వాటికి వెంటనే మరమ్మతులు చేసేలా ర్యాపిడ్ రెస్పాండ్ టీమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. పానీపూరి బళ్లను, చిన్నచిన్న వ్యాపారాలను మూసివేయాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు, జేసీ అసుతోష్ శ్రీవాత్సవ, కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి చంద్రశేఖర్

మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

భూములు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- పరిశ్రమ స్థాపించని భూముల్ని వెనక్కు తీసుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సూపర్ సిక్స్‌పై ప్రచారార్భాటమే గాని అమలు సమర్ధవంతంగా లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. నరసరావుపేటలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైసిపి కబ్జా చేసిన భూములను, పరిశ్రమల కోసం లాక్కున్న భూములను అధికారంలోకి రాగానే వెనక్కి తీసుకొని రైతులకు, పేదలకు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పల్నాడులోని సరస్వతి భూముల పర్యటనకు వెళ్లిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ భూములపై విచారణ జరిపి రైతులు న్యాయం చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. సరస్వతి, అంబుజా, అల్ట్రాటెక్, మైహోం సిమెంట్ తదితర కంపెనీలకు ఇచ్చిన భూముల్లో రైతులను బెదిరించి, ప్రలోభాలకు గురి చేసి లాక్కున్న భూములతో పాటు అసైన్డ్ భూములను చట్ట ప్రకారం వెనక్కి తీసుకోవాలని, వాటిల్లో ప్రభుత్వ రంగంలో పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు తీసుకున్న భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే భూములు వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన భూముల్లో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు? ఎంత మందికి ఉపాధి కల్పించారు? అనేదానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్‌లకు భూములు కట్టబెట్టడంలో టిడిపి కూటమి, వైసిపి విధానాలు ఒకటేనన్నారు. రాజధానికి రైతులిచ్చిన 34 వేల ఎకరాలు, 20 వేల ఎకరాల కుంట, అసైన్డ్ భూములను అభివృద్ధి చేయకుండా 2వ విడతలో గుంటూరు జిల్లా పరిధిలో 28 వేలు, పల్నాడు జిల్లాలో 16 వేల ఎకరాల భూసేకరణ ▶ 2లో

రిలయన్స్ ప్లాంట్ కోసం స్థల సేకరణకు కసరత్తు

పిఎం కుసుం సోలార్ ప్రాజెక్టుకు 94 ఎకరాలు కేటాయింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం స్థల సేకరణకు కసరత్తు వేగవంతం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. ప్లాంట్ ఏర్పాటుకు ఎంపిక చేసిన వెల్దుర్తి మండలం, రచ్చమల్లపాడు గ్రామం పరిధిలో సర్వే చేసిన వెయ్యి ఎకరాలు అటవీశాఖకు చెందిందని తేలడంతో మరో స్థలం ఎంపిక చేసి కేటాయింపుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వెల్దుర్తి మండలంలో 75 ఎకరాలు, దుర్గి మండలంలో 11 ఎకరాలు, మాచర్ల మండలంలో 8 ఎకరాలు మొత్తం 94 ఎకరాల ప్రభుత్వ భూమిని పిఎం కుసుం (సోలార్) ప్రాజెక్ట్ కింద నెట్‌కాప్ సంస్థకు కేటాయింపునకు ప్రతిపాదించారు.

విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న దశల వారి ఆందోళనకు వివిధ కార్మిక ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని యూటియఫ్ కార్యాలయంలో జి.నాగరాజు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించటంలో ఉన్న ఆసక్తి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మాత్రం లేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. 2022 నాటి పిఆర్సీ బకాయిలు నేటికీ చెల్లించకపోవటం దారుణమన్నారు. ఆదానీకి విద్యుత్ రంగాన్ని కట్టబెట్టడానికే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి ▶ 2లో

మాట్లాడుతున్న ముజఫర్ అహ్మద్

మాట్లాడుతున్న నేతాజి

పేదల సమస్యలపై పాదయాత్ర

పేదలకు ఇళ్ల స్థలాల హామీని విస్మరించిన లోకేష్ : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్ల స్థలం లేని 20 వేల నిరుపేతలకు ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి డిమాండ్ చేశారు. సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నేతాజి మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఉండవల్లి సమీపంలో 20 వేల మందికి ఇల్లు కట్టించి ఇస్తానని శిలాఫలకం వేశారని గుర్తుచేశారు. దీనికి సంబంధించిన పేదలకు స్థలం ఇవ్వడానికి ఇంతవరకు భూసేకరణ చేయలేదని అన్నారు. ప్రభుత్వ స్థలం లేకుంటే ప్రైవేటు భూమైనా సేకరించాలని కోరారు. పారిశ్రామికవేత్తలకు ఎకరం రూపాయి చొప్పున భూమిని అప్పగిస్తున్నారని, పేదలకు ఇళ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా గాని, మంగళగిరి నియోజకవర్గంలో గాని ఇంతవరకు భూమి చూడలేదని విమర్శించారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పేదల సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెలలో పాదయాత్ర, అనంతరం ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. జవహర్లాల్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అన్ని వార్డులోనూ ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకుంటామని, వాటిపై స్థానిక సచివాలయ అధికారులకు వినతులిస్తామని, 13, 14,15 తేదీల్లో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు, 17న చలో కార్పొరేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, ఈమని అప్పారావు, బి.వెంకటేశ్వర్లు, మంగళగిరి రూరల్ మండలం కార్యదర్శి యు.దుర్గారావు, తాడేపల్లి రూరల్ మండల రూరల్ కార్యదర్శి పి.కృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి తెనాలిలో జాతీయస్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కళల కాణాచి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి అక్టోబర్ 2 వరకు జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక, నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కళల కాణాచి అధ్యక్షులు బుర్రా సాయి మాధవ్ చెప్పారు. స్థానిక కొత్తపేటలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ వీణ అవార్డ్స్ పేరిట ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లుగానే 2025 సంవత్సరానికి గాను ఎంపిక చేసిన తొమ్మిది పద్య నాటకాలు, ఐదు సాంఘిక నాటకాలు, ఏడు సాంఘిక నాటికలు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏ ఆర్ కృష్ణ జాతీయ పురస్కారాన్ని గుంటూరు సంస్కృతి సంస్థ అధినేత సర్రాజు బాలచంద్రకు, బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి జాతీయ రంగస్థలం పురస్కారాన్ని గుంటూరుకు చెందిన ఉప్పలపాటి సైదులుకు, వేద గంగోత్రి వరప్రసాద్ జాతీయ రంగస్థల నిర్వాహక పురస్కారాన్ని సత్తెనపల్లి కి చెందిన నూతలపాటి సాంబయ్యకు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించే పోటీలు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు పద్య నాటకాలు, సాయంత్రం ఐదు గంటల నుంచి 9 గంటల వరకు సాంఘిక నాటక, నాటికలు ప్రదర్శిస్తారని చెప్పారు. సమావేశంలో చెరుకుపల్లి సింగారావు, వేమూరి విజయభాస్కర్, తాడి బోయిన హరి ప్రసాద్, కె మధుకర్, నారాయణ, షేక్ అబ్దుల్ హకీం జానీ, దేవరపల్లి భవాని, ఐనాల మల్లేశ్వరరావు, కొండముది రమేష్, రామలింగేశ్వర రావు, బి మోహనరావు పాల్గొన్నారు.

తోపుడు బళ్లు అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవాలనే నిరుపేదలకు టిడిపి మాజీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ తోపుడు బళ్ళు అందించే కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికి సుమారు రూ.కోటి వ్యయంతో 526 తోపుడు బళ్ళు అందించారు. శుక్రవారం మరోసారి తుళ్లూరులోని హెచ్ఎస్ ఆర్ కల్యాణ మండపం వద్ద 34 ఇస్త్రీ, టిఫిన్, కూరగాయల బళ్లను పేదలకు అందజేశారు. ఈ సంద ర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, పేదలకు సాయం చేయాలన్న నారాలోకేష్ స్ఫూర్తితో తోపుడు బళ్ళు అంద జేస్తున్నట్లు చెప్పారు. తుళ్లూరు ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించడంతో ఆర్థిక పరిస్థితులు మెరుగు పడి సేవా కార్యక్రమాలకు వెసులుబాటు కలిగిందన్నారు. కార్యక్రమం లో కాటా అప్పారావు, జమ్ముల అనిల్, మూల్పూరి రాంబాబు, విజయ్, కొల్లి నరేంద్ర,పాటిబండ్ల జయకృష్ణ, జమ్ముల సాంబశివరావు, జొన్నకూటి ఏడు కొండలు, కె.బ్రహ్మయ్య, గంజిమాల ఇజ్రాయేలు పాల్గొన్నారు.

జోరువానతో జలమయం

(మొదటి పేజీ తరువాయి)

పారుతోంది. వర్షాకాలలో తరుచూ చంద్రవంక పొంగిపొర్లి పారుతుండటంతో రాకపోకలకు అటంకం ఏర్పడుతోంది. ఆయా బ్రిడ్జిలు ఎత్తు పెంచి, హైలెవల్ బ్రిడ్జీలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

విరిగిపడిన కొండ చరియలు

నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి సమీపంలో రోడ్డువెంట ఉన్న ఎత్తైన కొండ చరియలు విరిగి బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. పైనుండి దొర్లుతూ వచ్చిన బండరాళ్లు రోడ్డువెంట ఉన్న డ్రెయిన్లో పడటంతో పాక్షికంగా దెబ్బతిన్నది. గురువారం అర్ధరాత్రి దాటక భారీ వర్షం శుక్రవారం ఉదయం 10 గంటల వరకు కురవడంతో కొండప్రాంతమంతా నానింది. మట్టికరిగి బండరాళ్లు దొర్లుతూ రోడ్డుపైకి వచ్చాయి. ఆ సమయంలో రోడ్డుపై వాహనాల రాకపోకలు లేకపోవడంతో నష్టమేమీ వాటిల్లలేదు. రోడ్డుపై పడిన బండరాళ్లను విజయపురిసౌత్ పోలీసులు తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూశారు. కొండపై లూజుగా ఉన్న బండరాళ్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో సీజనల్ వ్యాధుల నియంత్రణకు మంచినీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించడంతోపాటు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులతో సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ డయేరియా కేసులు వేగంగా గుర్తించి పూర్తి స్థాయిలో నియంత్రణ చర్యలు చేపట్టినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. డయేరియా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను ఖచ్చితంగా గుర్తించడంతోపాటు అక్కడ అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు, నియంత్రణ చర్యలు తీసుకోవడం, పూర్తిస్థాయిలో బాధితులకు వైద్యసహాయం అందించటం ద్వారా సకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరి కట్టడం సాధ్యమైందన్నారు. కేసుల నమోదు తగ్గుముఖం పట్టిందన్నారు. భారీ వర్షాలు, పైప్ లైన్లు రకరకాల కారణాలతో డయేరియా సోకినట్లు తెలిసిందన్నారు. నగరంలో దాదాపు 11 లక్షల మందికి సరఫరా చేస్తున్న నీటిపై తగిన పర్యవేక్షణ ఉండాలన్నారు. కృష్ణానది నుంచి వచ్చే తాగునీటిని శుద్ధి చేయడంతో పాటు స్థానిక రిజర్వాయర్ల ద్వారా సరఫరాను, పైప్‌లైన్ ద్వారా ఇళ్ళకు పంపిణీ చేసే ప్రక్రియను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. రిజర్వాయర్లు, ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్దేశిత సమయంలో శుభ్రపరచడంతోపాటు తదుపరి శుభ్రపరిచే తేదీలను ప్రదర్శించాలన్నారు. నగరంలో ఆహారాన్ని విక్రయించే దుకాణాలపై, ప్రైవేటు ఆర్ఓ ప్లాంట్లపై తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా మెరుగుదల కోసం ఉత్సాహంగా ఉన్న సీనియర్ సిటిజన్ల భాగస్వామ్యంతో కమిటీ వేసి మరింత పర్యవేక్షణ చేస్తామన్నారు. తొలుత కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డయేరియా నివారణకు చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు.

మాట్లాడుతున్న మంత్రి పెమ్మసాని

భూములు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమంజసం కాదన్నారు. భూములిచ్చిన రైతులకు ప్లాట్లు ఇవ్వకుండా 2వ విడత భూ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. భూములివ్వకుంటే అమరావతి ఒక మున్సిపాలిటీ మాత్రమే అవుతుందంటూ సిఎం చంద్రబాబు మాట్లాడ్డం రాజధాని ప్రాంత రైతులను కలవరపాటుకు గురి చేస్తోందన్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం రైతులకు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని, రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రైతు ఆత్మహత్యల్లో పల్నాడు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. గతేడాది పల్నాడు జిల్లాలో 2 లక్షలు ఎకరాల్లో మిర్చి సాగు చేసిన రైతులు మద్దతు ధరకు కోసం ఎదురు చూస్తున్నారని, పంటను మద్దతు ధరకు కొనాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.11,870 పథకం ఒక్క రైతుకు వర్తించలేదన్నారు. చివరి కాడ వరకు పొగాకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి 6 లక్షల కిలోలే కొన్నారని, రైతుల వద్ద నిల్వ ఉన్న 32 లక్షల కిలోల నల్లబర్లీ పొగాకు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో పత్తి సాగైందని, క్వింటాళ్ రూ.10 వేల మద్దతు ధరకు కొనాలని కోరారు. అమెరికా నుండి దిగుమతైన పత్తికి 11 శాతం పన్ను మినహాయింపు, సిసిఐ నిర్వీర్యం సరికాదన్నారు. కేరళ తరహా మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలను భూములను కార్పోరేట్ పరం చేయడమే లక్ష్యంగా టిడిపి కూటమి విధానాలున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టు వ్యవస్థలో మగ్గిపోతున్నా మూడు రకాల వేతనాలు, పీస్‌రేటు పేరుతో శ్రమదోపిడీ చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎపిఆర్‌పిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాబుప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆర్టిజెన్సీగా మార్చి రూ.46 వేలు ఇస్తుంటే మన రాష్ట్రంలో కార్మికుల్ని మూడు రకాలుగా విభజించి రూ.27 వేలు, రూ.21 వేలు, రూ.18 వేలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. పదేళ్లు దాటిన కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఇంక్రిమెంట్లు గతంలో ఇచ్చిన విధంగానే ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును ప్రకారం ప్రమాదకర పనుల్లో చేస్తున్న కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తన సమస్యగా భావిస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. రెగ్యులర్ చేయాలని, థర్డ్‌పార్టీగా ఉన్న దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, సిపిడిసిఎల్ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులకు జాతీయ, పండుగ సెలవులకు ఇవ్వాల్సిన బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని, కార్మికులందరికీ రూ.కోటి ఇన్సూరెన్స్ అమలు చేయాలని, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్లు, బిల్లు కలెక్షన్ ఏజెంట్లు అందరికీ కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.పవన్, సిఐటియు నగర కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కొల్లిపర

కృష్ణానదికి వరదలు తగ్గేవరకు సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హమీమ్ అన్సార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వరద ముపు గ్రామాలైన అన్నవరపులంక బొమ్మవానిపాలెం గ్రామాల్లో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలిసి పర్యటించారు. వరద పరిస్థితిపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సంజనాసింహ ఆయా గ్రామాల్లో పరిస్థితులను గురించి కలెక్టర్కు వివరించారు. వరదల వల్ల పంట నష్టం వివరాలు రైతులని అడిగి తెలుసు కున్నారు వరదలు తగ్గేవరకు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అంటువ్యాధులు ప్రబల అవకాశం ఉన్నది కావున తగు చర్యలు తీసుకోవాలని పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ గోపాలకృష్ణ ఎంపీడీవో విజయలక్ష్మి ఓ శనివాస్ రెడ్డి సర్పంచ్ రజిని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మురుగునీటిలో స్ప్రే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సీజనల్ వ్యాధులను నివారించేందుకు మండల పరిధిలోని గొల్లపాలెంలో శుక్రవారం ఫిరంగిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫీవర్, యాంటీ, లార్వల్ ఆపరేషన్లు నిర్వహించారు. దోమల లార్వాలను నాశనం చేయడానికి బాక్టీసైడల్ మందును డ్రైనేజీలో, నిల్వ ఉండే మురుగు కాలువల్లో స్ప్రే చేపట్టారు. సైడ్ డ్రైన్స్‌ను శుభ్రపరచడంతో పాటు తాగు నీటి బావుల చుట్టు పరిసర ప్రాంతాల్లో మురుగు నీటిని తొలగించారు. కార్యక్రమంలో హెల్ సూపర్వైజర్ అబ్దుల్ రెహమాన్, ఏఎన్ఎం జి వేలంగిని రాణి, ఎమ్మెల్యే హెచ్ పి సువర్ణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

రేపూడిలో శ్రమదానం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఏక్ దిన్ ఏక్ గంట ఏకి సాత్ అనే నిర్వచనంతో మండల పరిధిలోని రేపూడిలో శుక్రవారం శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతహి సేవా స్వభావ స్వచ్ఛత కార్యక్రమాన్ని ఫిరంగిపురం ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తాగునీటి వాటర్‌ట్యాంక్ సమీపంలో చేపట్టిన ఇన్చార్జ్ ఎంపీడీవో రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏయూ వీసీ రాజీనామా చేయాలి : ఎఐఎస్ఎఫ్

మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్రయూనివర్సిటీలో కనీసం ఆక్సిజన్ కూడా లేకపోవడంతో అస్వస్థతకు గురైన విద్యార్థి అత్యంత విషాదకరమని ఎఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు తెలిపారు. శుక్రవారం విశాఖపట్నంలోని ఎయూ వర్సిటీలో బీఈడీ రెండవ సంవత్సరం చదువుతున్న మణికంఠ విద్యార్థి ఫిట్స్ వచ్చి గుండెపోటుతో చనిపోయాడని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విసి రాజీనామా చేయాలని, మణికంఠ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేవలం యూనివర్సిటీలో వైద్య వసతులు లేకపోవడం వలనే మణికంఠ అనే విద్యార్థికి సరైన సమయంలో ఆక్సిజన్ పెట్టలేని పరిస్థితి నెలకొందనీ ఇది కేవలం ఏయు వైస్ చాన్సులర్ నిర్లక్ష్యమని తెలిపారు. గతంలో పలుమార్లు విద్యార్థి సంఘంగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు యూనివర్సిటీలో ఉన్న వైద్యశాలలో ఆక్సిజన్లు అందుబాటులో ఉంచాలని కోరినప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో ఈ సంఘటన చోటు చేసుకుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలు ప్రత్యేకంగా వైద్యశాలలు నిర్మించి అందులో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో లైబ్రరీ నుంచి ప్రధాన ద్వారం వరకు విద్యార్థులతో కలిసి కవోత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాలెం నాసరయ్య , అమర్నాథ్, అర్జున్, అఖిల్, వెంకీ నాయక్, హెబ్రీ తదితరులుపాల్గొన్నారు.

నాగార్జున వర్సిటీలో కొవ్వొత్తుల ర్యాలీ

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

పల్నాడు జిల్లా, వినుకొండ పట్టణం రానాహుస్సైన్ బజారు, షేక్.ఖాశిం సైదా S/o మస్తాన్ వలి... అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా తల్లి గారైన షేక్ ఫరీద్ బి ద్వారా ది:28-10-2009న వినుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ పొందిన ఒరిజినల్ డాక్యుమెంటు (నెం:6911/2009) ది.5-09-2025న ఇంటి వద్ద నుండి జిరాక్స్ కొరకు కొత్తపేట వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా సెల్ నెం.9849281404 నందు సంప్రదించ గలరు. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాధ్యుల గుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, GUNTUR
O.S. 1022/2020

Between :
State Bank of India RACPC, Guntur,
Rep by its Manager, Recovery .... Plaintiff
AND
Sirimalla Gopi Venkata Subba Rao
.... Defendant

To,
Defendant :
Sirimalla Gopi Venkata Subba Rao, S/o Satyanarayana, Hindu, aged 47 years, Business, R/o House No. 7-17-251/A, 1st Floor, Srinagar, Guntur-2.

NOTICE

పై నెంబరు దావాను వాది అయిన బ్యాంకు వారు ప్రతివాది పొందినటువంటి కారులోను ను వసూలు పరచుకొను నిమిత్తం దాఖలు చేయగా అందుపై అనేక మార్లు పై కోర్టు నుండి నోటీసులు (సమన్లు) పంపినను బుద్ధిపూర్వకంగా తీసుకొనకకాలయాపన చేయు చున్నారు. పై కోర్టువారి ఆర్డరు ప్రకారం మీకు (ప్రతివాదికి) ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా ది. 10-10-2025కు వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.ల నుండి పైన చూపిన కోర్టులో హాజరయి తమ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By the Order of the Court)

D.V.SaiNath
Guntur, **Advocate for Plaintiff, Guntur.**
Dt : 25-09-2025 **Cell . 9440181424**

బస్సుఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆగి ఉన్న ఆటోను కనిగిరి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తి గాయపడిన సంఘటన ప్రత్తిపాడు మండలంలోని తుమ్మల పాలెం ఎన్‌హెచ్ 16లో చోటు చేసుకుంది. ప్రత్తిపాడు హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం పచ్చిమ గోదావరి జిల్లా అచ్చంట మండలం కాండ మంచిలీ గ్రామానికి చెందిన మానూరి త్రినాథ్ విజయవాడలో ఉంటూ డ్రైవర్‌గా పని చేసుకుని జీవిస్తున్నారు. శుక్రవారం రాత్రి తన మేనల్లుడు పొదిలి మోషేతో కలిసి మహేంద్ర ఆటోలో ప్లాస్టిక్ కుర్చీలను లోడు వేసుకొని విజయ వాడ నుండి తిరుపతికి బయలుదేరారు. కాల కృత్యాలు తీర్చుకునేందుకు తుమ్మల పాలెం వద్ద రోడ్డు పక్కన ఆటోను ఆపారు. ఆ సమ యంలో కనిగిరి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు అది వేగంగా ఆటోను గుద్దడంతో ఆటోతో పాటు త్రినాథ్ రోడ్డుపై పడిపోయారు. పొదిలిమోషే 108 వాహనం సాయంతో చిలకలూరి ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కానిస్టేబుల్ రాజేష్ తెలిపారు.

గాయపడిన త్రినాథ్

297వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 297వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కూరపాటి స్టీవెన్, సిపిఎం నాయకులుఈ నరసింహారావు, కార్మికులు బి.సూర్యప్రకాష్, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో సిహెచ్ పిచ్చయ్య, ఎంఆశీర్వాదం, డి.నాగేశ్వరావు, షైకసుభాని, వై సాంబశివరావు కూర్చున్నారు. కార్యక్రమంలో వైరమాదేవి, శరమ్మా, వి రిబ్కా, శివకుమారి,డి నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

పంట కాల్వలో మృతదేహం

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి ఆర్ఎంఎస్ కాలనీకి చెందిన కొర్రపాటి సాల్మన్ రాజు(45) మృత దేహం శుక్రవారం ఉదయం వడ్డేశ్వరం వద్ద పంట కాలువ తూములో తాడేపల్లి పోలీసులు కనుగొన్నా రు. సాల్మన్ రాజుని తాడేపల్లి నుండి కొంతమంది ఆటోలో తీసుకువెళ్ళి కొట్టి చంపి పంట కాలువలో పడేసారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మద్యం సేవించే అలవాటు ఉన్న సాల్మన్ రాజు స్నేహి తులతో కలిసి వెళ్లారని పోలీస్ విచారణలో తేలింది. తాడేపల్లి ఎస్సై ఎస్‌కే ఖాజావలి ఆరు గురు యువకులను స్టేషనుకు పిలిపించి విచారిస్తు న్నారు. మృతదేహాన్ని మంగళగిరి మార్చురీకి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యానర్ల చించివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మంగళగిరి

దసరా నవరాత్రుల సందర్భంగా పార్క్ రోడ్డు లో అమ్మవారి చిత్రాలతో మూడు బ్యానర్లను ఏర్పా టు చేశారు. వీటిలో రెండు బ్యానర్లను గుర్తు తెలి యని దుండగులు చించి వేశారని నూక బత్తిన పూర్ణ భవానీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మంగళ గిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో పునరా వృతం కాకుండా చూడాలని కోరారు. సీసీ కెమెరా ల ఫుటేజ్ ఆధారంగా విచారించి కేసు నమోదు చేస్తా మని పట్టణ ఎస్సై శ్రీహరి తెలిపారు.

విద్యుత్ స్తంభానికి మంటలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లి సెంటర్ వంశీ హైస్కూల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈదురు గాలులకు వైర్లు ఒకదాని కొకటి తగలడం వల్ల మంటలు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదే స్తంభానికి కేబుల్ వైర్లతో పాటు వివిధ రకాలవైర్లు పెద్ద ఎత్తున చుట్టబడి ఉన్నందున షార్ట్ సర్క్యూ ట్ వల్ల మంటలు చెల రేగి ఉంటాయని భావిస్తున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
పట్టాభిపురం బ్రాంచి (50880), శ్రీ మాన్షన్ అపార్ట్‌మెంట్, పట్టాభిపురం మెయిన్ రోడ్డు, గుంటూరు, ఎపి-522006

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / తనఖాదారులు/ హామీదారులు : 1) మరణించిన శ్రీ షేక్ ఖాసీం పీర్ గారికి చట్టపరమైన వారసులు : i) శ్రీ షేక్ మహాబాషా, తండ్రి : షేక్ ఖాసీం పీర్, చిరునామా : డి.నెం. 7-19-13, 7వ లైన్, కాకుమానివారి తోట, గుంటూరు. **ii) శ్రీమతి షేక్ గౌసియా,** తండ్రి : షేక్ ఖాసీం పీర్, చిరునామా : డి.నెం. 7-19-13, 7వ లైన్, కాకుమానివారి తోట, గుంటూరు. **iii) శ్రీ షేక్ ఖాజా మొహిద్దీన్ బాషా,** తండ్రి : షేక్ ఖాసీం పీర్, చిరునామా : డి.నెం. 7-19-13, 7వ లైన్, కాకుమానివారి తోట, గుంటూరు. **2) శ్రీమతి షేక్ నూర్జహాన్,** భర్త : షేక్ ఖాసీం పీర్, చిరునామా : డి.నెం. 7-19-13, 7వ లైన్, కాకుమానివారి తోట, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు శ్రీ షేక్ ఖాసీం పీర్ గారికి చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 24-02-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 28-04-2022న** అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 24-02-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, కాకుమానువారితోట, 6వ లైన్, పాత డోర్ నెం. 7-7-35, కొత్త డోర్ నెం. 32-24-2025, కొత్త వార్డు నెం. 5, బ్లాక్ నెం. 12, టి.ఎస్.నెం. 722/1 వద్ద 136.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** జి. కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర :** హోటల్ వెంకయ్య గారి ఆస్తి, **ఉత్తరం :** హుస్సేన్ బీ గారి ఆస్తి. పై సరిహద్దుల మధ్య 136.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు అందలి గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్.

తేది : 10-09-2025
ప్రదేశం : గుంటూరు
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
పట్టాభిపురం బ్రాంచి (50880), శ్రీ మాన్షన్ అపార్ట్‌మెంట్, పట్టాభిపురం మెయిన్ రోడ్డు, గుంటూరు, ఎపి-522006

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ విజయ ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ **: శ్రీ యమన ఆదినారాయణ రెడ్డి,** తండ్రి : సుబ్బారెడ్డి, డోర్ నెం. 22-7-27, 28, మహేష్ బ్యాంక్ ప్రక్కన, లాలాపేట, గుంటూరు - 522003. **మరొక చిరునామా :** డోర్ నెం. 22-7-39, మేదర బజారు, లాలాపేట, గుంటూరు - 522003. **హామీదారు : శ్రీమతి యమన విజయలక్ష్మి,** భర్త : యమన ఆదినారాయణరెడ్డి, డోర్ నెం. 22-7-39, మేదర బజారు, లాలాపేట, గుంటూరు - 522003.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది అనగా 21-07-2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	21-07-2025 నాటికి మొత్తం బకాయి
CCGEN 508805010060031	Rs. 3,49,99,578.32	Rs. 4,98,360.00	Rs. 3,54,97,938.32 p

ప్రాథమిక / కొల్లాటిరల్ హామీ : ఆస్తి నెం. 1 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, నల్లపాడు పంచాయితీ లిమిట్స్, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఎ.పి. ఆగ్రో గోడౌన్ దగ్గర, నల్లపాడు గ్రామం, డి.నెం. 610/1 వద్ద మొత్తం విస్తీర్ణం ఎకరా 5.44 సెంట్లు అందలి ఎకరా 4.12 సెంట్లు భూమిని ప్లాట్స్ గా విభజించగా అందలి 304 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు :** చల్లా వెంకటేశ్వరరెడ్డి మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** 20 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** రత్న కుమారి, భర్త : బక్క రామారావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** లక్ష్మీ, భర్త : శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి. పై సరిహద్దుల మధ్య 304 చ॥గ॥లు లేదా 254.18 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము.

ఆస్తి నెం. 2 : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, లాలాపేట, బేస్త వీధి, మున్సిపల్ పాత వార్డు నెం. 11, కొత్త వార్డు నెం. 23, బ్లాక్ నెం. 1, టి.ఎస్.నెం. 36, డోర్ నెం. 22-7-39, కొత్త డోర్ నెం. 78-18-1083 వద్ద 146.50 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ కమ్ కమర్షియల్ బిల్డింగ్. **హద్దులు : (డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు :** బెజ్జం వీరయ్య గారికి చెందిన ఇంటి గోడ, **దక్షిణం :** తియ్య అంజయ్య గారికి చెందిన ఆస్తి, **పడమర :** దేవరాపల్లి మంగమ్మ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** చదలవాడ అన్నపూర్ణమ్మ గారికి చెందిన ఇల్లు. **మరలా దక్షిణం :** దేవరపల్లి మంగమ్మ గారికి చెందిన ఆస్తి, **మరలా పడమర :** పిచ్చయ్య గారు ఇతరులకు విక్రయించిన కొంత ఆస్తి, పాత్‌వే కొరకు 35.3 అ॥ కొంత ఆస్తి, (పై సరిహద్దుల మధ్య 146.50 చ॥గ॥లు లేదా 123.50 చ॥మీటర్ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ కమ్ కమర్షియల్ బిల్డింగ్)

హైపోథికేషన్ కాబడిన చరాస్తుల వివరాలు ఈ క్రింద విధంగా :
తనఖాపెట్టబడి స్టాక్స్ మరియు బుక్ అప్పులు.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **సిసిజిఈఎన్ లోన్ ల క్రింద మా పట్టాభిపురం బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 21-07-2025 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 23-07-2025 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన పల్నాడు జిల్లా, చిలకలూరిపేట పట్టణ కాపురస్థుడు నాయుడు లక్ష్మయ్య గారి కుమారుడు నాయుడు శ్రీనివాసరావు అను వారు ఇచ్చిన సమాచారము ప్రకారం యావన్మందికి తెలియ చేయునది ఏమనగా, నా క్లయింట్ పేరిట శ్రీ చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసునందు ది. 19-10-2006వ తేదీన దస్తావేజు నెం. 4897/2006 గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజును ది.15-09-2025వ తేదీన చిలకలూరు పేట, సుబ్బయ్య తోట నందు గల నా క్లయింటు ఇంటి దగ్గరనుండి జిరాక్సు నిమిత్తం బండిపై భాస్కర్ సెంటర్ నందుగల జిరాక్సు వద్దకు వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యడల నాకు గానీ, నా క్లయింటు కు గానీ తెలియ చేయగలరు.

DASARI CHITTIBABU, Advocate
Sanjeeva Nagar, Chilakaluripet
Palnadu Dt., A.P.-522616
Cell: 9908061232

NOTICE
IN THE COURT OF THE II ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No.1168/2023

Between:
Shaik Karimunisa& Others....Petitioners
And
K.R.Suresh Kumar & Others
.... Respondents

To,
R-1: K.R. Suresh Kumar, S/o.K.V.Ramakrishnan, R/o.A Sector Near National Cinemal Hall, Naharlagun, Arunachal Pradesh Pin No.791110, (Owner of Ashok Leyland Travel Bus bearing No. AR 01 J 5226)

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేయగా సదరు పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.28-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:28-10-2025.

తోట శ్రీనివాస రావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
5వలైను కన్నా వారి తోట, గుంటూరు,
సెల్.9848461613

Suit Summons
IN THE COURT OF THE V ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.810/2022

Between:
M/s.Sambasiva Cotton Ginning Mills
Rep. by its Managing Partner
Sri Gunda Ramesh Babu ... Plaintiff
And
M/s.Sri Venkata Uma Sankar Spintes Pvt. Lid, rep. by it's Rep. by its Managing Director Chunduru Srinivasarao& Others
....Defendants

To,
D-3: ChunduruRatna Visalakshimi, W/o.Srinivasanao,R/o.Door No. 6-5-78, 6/3 lane, Maruthi Krupa, 4th Floor, Arundelpet, Guntur(City&Dt.),
D-4: Chunduru Venkata Siva Sri Nagini, W/o.late Chunduru Venkateswararao, R/o.Flat No. 203, Indraprasta Apts,6/3 lane, Door No. 5-50-65, 66,Brodipet, Guntur (City & Dist)

పై నెంబరు దావాలో 3 & 4 వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.14-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉగం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:14-10-2025

యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,
వాది తరపు అడ్వకేట్, బృందావన్ గార్డెన్స్,
గుంటూరు, సెల్: 94411 26993

జీఎస్టీ మార్పులతో లబ్ధిపై వివరాలకు హెల్ప్ డెస్క్‌లు

దసరా నుండి దీపావళి వరకు అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జీఎస్టీ సంస్కరణలపై దసరా నుండి దీపావళి వరకు ప్రచారం ఉంటుందని పల్నాడు జిల్లా కృతిక శుక్ల అన్నారు. ఈ కార్యక్రమాలకు జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగాను, వాణిజ్య పన్నుల శాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గాను వ్యవహరిస్తుందని తెలిపారు. జీఎస్టీ అమలు, అవగాహన కార్యక్రమంపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ సవరణలతో నిత్యావసర సరుకులు, గృహ ఉపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, హోటల్, వ్యవసాయ ఉపకరణాల ధరలు గణనీయంగా తగ్గుతాయన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ పేరుతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా, మండల, మున్సిపాలిటీ, గ్రామ, వార్డు స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో జిఎస్టి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి వివిధ రకాల వస్తువులపై చేకూరే లబ్ధిని వివరించాలని చెప్పారు. చివరి రోజు అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సామూహిక దీపావళి వేడుకలు జిల్లా స్థాయిలో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ జాన్ స్టీవెన్సన్ పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వరికెపూడిశెల, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టులకు సహకారం

జిల్లాలో నిర్మిస్తున్న వరికెపూడిశెల ప్రాజెక్ట్, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టులకు సహకారం అందిస్తానని కలెక్టర్ చెప్పారు. ఆయా ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమీక్షలో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అవసరమయ్యే అనుమతుల కోసం నిరీక్షించకుండా తన దృష్టికి తేవాలన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు సంబంధించి అలైన్‌మెంట్ ఫిక్సింగ్‌ను వారం రోజుల్లోగా పూర్తి చేసి ల్యాండ్ ప్లాన్ షెడ్యూళ్లను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో వరికెపూడిశెల ప్రాజెక్టు ఎస్ఇ వెంకట రత్నం, పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ ఈఈ శివరాం ప్రసాద్, డిఈలు శ్రీనివాస్, రాజ్ కుమార్, ఏఈలు వెంకటేశ్వర్లు, శంకరాచారి పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేయండి

ఎంపి, సిఎస్ఆర్ నిధులతో వినుకొండ నియోజకవర్గంలో మంజూరైన 7 ఆర్వో ప్లాంట్లను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు, నూజెండ్ల, వినుకొండ మండలాలకు మంజూరైన 23 ఆర్వో ప్లాంట్లలో 16 ప్లాంట్లు ఇప్పటికే పూర్తి కాగా మిగిలిన 7 ఆర్వో ప్లాంట్లపై అధికారులను వివరణ కోరారు. అవసరం లేని ఆర్వో ప్లాంట్లను ఇతర ప్రాంతాలకు తరలించడం లేదా వాటి నిధులను ఇతర ప్లాంట్ల నిర్మాణాలకు వినియోగించాలని సూచించారు. ఈ మేరకు నిర్వహించిన సమీక్షలో సిపిఓ మాలతి, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఇఒ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- సత్తెనపల్లి

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు సత్తి, మండల కార్యదర్శి డి.అమూల్య, నాయకులు ఇషాంత్ విమర్శించారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ సత్తెనపల్లి మండలంలోని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలుర పదో తరగతి విద్యార్థులకు దసరా సెలవుల్లో పాఠశాల నిర్వహిస్తున్నారని, ఈ విషయమై గురువారం ఎంఇఒ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని చెప్పారు. పదో తరగతి విద్యార్థులు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 9 గంటలకు వరకు రోజు మొత్తంలో 15 గంటల పాటు పాఠశాలలో ఒత్తిడి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని, విద్యాసంస్థలతోపాటు ఎంఇఒపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే డిఇఒ కార్యాలయం వద్దే ధర్నా చేస్తామన్నారు.

ఎఐలో జాతీయ స్థాయి పోటీలకు ఎన్ఇసి విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం యలమంద గ్రామంలోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ విభాగం చివరి ఏడాది విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక సిసి టివి సర్వేలెన్స్ సెక్యూరిటీ - ఫొరెన్సిక్ హ్యాకథాన్ 2.0లో ఎంపికయ్యారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సైబర్ పీస్ సంస్థతో కలిసి నిర్వహించిన పోటీల్లో తమ కళాశాలకు చెందిన కోమలి కడియాల, జయవిజయ, రాజశేఖర్ బృందం దేశ వ్యాప్తంగా 750కు పైగా జట్లతో పోటీపడి, టాప్-12లో నిలిచారని కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు తెలిపారు. ఈనెల 29-30 తేదీల్లో ఢిల్లీలో ప్రాజెక్టుకు వీరు సిద్ధమయ్యాలన్నారు. ఎంపికైనవ ఆరిని చైర్మన్‌తోపాటు కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, ఏఐ విభాగాధిపతి డాక్టర్ బి.ఝాన్సి వజ్రం అభినందించారు.

మాచర్లలో నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - మాచర్ల

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ కళాశాల నందు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహుళజాతి కంపెనీలతో నిర్వహించే ఈ జాబ్ మేళాలో పెద్దఎత్తున నిరుద్యోగ యువత పాల్గొని, ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయని, మరిన్ని వివరాలకు 77027 00990, 94921 58153 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ఐలమ్మ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పేదలకు భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నాటి నిజాం నియంతృత్వంపై ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. సాయుధ పోరాటంలో 10 వేల మందికి పైగా ప్రాణాలను కోల్పోయారని, వారి త్యాగ ఫలితంగా 10 లక్షల ఎకరాలు భూమి తెలంగాణ పేదలకు దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా 25 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ పాషావలి, లైన్స్‌క్లబ్ పాస్ట్ రీజియన్ చైర్మన్ కొమర నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ బచ్చు వెంకట సుబ్బారావు, ఎల్‌విసి డెవలప్మెంట్ అధికారి ఊటుకూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ రీజియన్ సెక్రెటరీ చుండూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పేదలకు చీరల పంపిణీ

గాదెవారిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో హై వోల్టేజ్ సమస్య

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని గాదెవారిపల్లి గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు కొంతకాలంగా అధిక వోల్టేజ్ సమస్య వేధిస్తోంది. దీనివల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా గృహ పరికరాలు దెబ్బతింటున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం గాదెవారిపల్లి ఉపకేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో టాప్‌చేంజర్, ఓ యాలిటీసీ కాయిల్ సరిగా పనిచేయకపోవడం వల్ల కరెంటు నియంత్రణ లోపిస్తోంది. ఫలితంగా సాధారణంగా 220-240 వోల్ట్ సరఫరా కావాల్సిన చోట 314 వోల్ట్స్ పైగా వస్తోంది. దీనివల్ల ఇప్పటికే పలువురి ఇళ్లలోని ఫ్రిజ్‌లు, ఫ్యాన్‌లు, ఇన్వర్టర్లు, టెలివిజన్లు వంటి పరికరాలు దెబ్బతిని ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. లైట్ ఆన్ చేస్తే ఎప్పుడూ కాలిపోతుందేమోనని భయం వేస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేసినా చర్యలు తీసుకోవడం లేదని అసహనానికి గురవుతున్నారు. దీనిపై విద్యుత్ ఎఇని వివరణ కోరగా హై ఓల్టేజ్ సమస్య తమ దృష్టికి వచ్చినదని, త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.

కనువిందు చేస్తున్న మినీ నయాగరా

నీటితో కళకళలాడుతున్న ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించేందుకు తరలివస్తున్న పర్యాటకులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

భారీ వర్షాల నేపథ్యంలో పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతాలలో భారీగా వర్షాలు కురుస్తూ ఉండటంతో ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. నల్లమల నుంచి పరవళ్లు తొక్కుతూ వచ్చే మూడు వాగుల సంఘమమే ఎత్తిపోతల జలపాతం. ఈ నీరు 70 అడుగుల ఎత్తు నుంచి కిందకు ప్రవహిస్తూ ఉండటంతో జలపాతం నయాగరా అందాలను తలపిస్తోంది. మాచర్ల నుండి నాగార్జునసాగర్ మార్గంలో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఎత్తిపోతల జలపాతం 70 అడుగుల ఎత్తైన జలపాతం. కృష్ణానది ఉపనది అయిన నక్కవాగు, చంద్ర వంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జలపాతం. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు పాల నురగల జలపాతాలతో పర్యాటకులను ఎంతో అబ్బురపరుస్తోంది. సుందర ఎత్తిపోతలను చూసేందుకు పర్యాటకులు బారులు తీరుతున్నారు. అటు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునకొండ, మ్యూజియంను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు ఎత్తిపోతల చూసేందుకు ఆసక్తిని చూపుతున్నారు. ఈ జలపాతం సుమారు 3 కిలోమీటర్ల వరకు ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది.

26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక కొనసాగుతోంది. దీంతో సాగర్‌లో శుక్రవారం కూడా 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగులు వరకు, 4 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,30,182 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 2,73,762 క్యూసెక్కులు వచ్చి చేరుతుంటే సాగర్ నుంచి మొత్తం ఔట్ ఫ్లోగా 2,73,762 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడికాల్వకు 8,529 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,251, ఎస్ఎల్బీసీకి 1,800, వరద కాల్వకు 300 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయ నీటిమట్టం 587.40 అడుగుల వద్ద ఉంది. ఇది 305,7464 టీఎంసీలకు సమానం.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మాచర్ల

ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారతాన్ని తీర్చే శక్తి ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. డీఎస్సీలో సత్తాచాటి, నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నవారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న మాచర్ల నియోజకవర్గ నూతన ఉపాధ్యాయుల బృందం శుక్రవారం ఎమ్మెల్యేను కలవగా వారిని ఆయన అభినందించారు. నియోజకవర్గం నుంచి 98 మంది స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పల్నాడు జిల్లాలో అత్యధిక నూతన ఉపాధ్యాయులుగా మాచర్ల నియోజకవర్గం నుంచి ఎంపికకావడం గర్వకారణమన్నారు. యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మరింతగా పోటీపడి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బంగారం పని చేసే కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బంగారం పని చేసే కార్మికులను ఆదుకోవాలని, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరులోని నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం పి.నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఈమని అప్పారావు మాట్లాడుతూ బంగారం ధరలు విపరీతంగా పెరగటం, పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ రావడం వల్ల బంగారం పని చేసే కార్మికులకు పని లేకుండా పోయిందని, దీంతో వందలాదిమంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్పుల పాలవుతూ ప్రైవేటు వడ్డీల బారిన పడుతున్నారని

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

తెలిపారు. గతంలో చేనేత పనులు లేక బంగారు పనుల్లోకి వచ్చి పనులు చేసుకుంటున్నారని ఇప్పుడు ఆ పనులు కూడా కోల్పోయారని అందువల్ల ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ నిర్ణయించిన కనీస వేతనాలు ఎక్కడ అమలు జరగడంలేదని రోజుకి 300 నుండి 400 రూపాయలు మాత్రమే వేతనం వస్తుందని ఈ వేతనాలతోటి వ్యవసాయ కూలీలు ఎలా బతకాలని ప్రశ్నించారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములలోను, చెరువు పోరంబోకు భూములోను ఫారెస్ట్ భూములలోను నివాసముంటున్న పేదలకు ఆగస్టు 15లోపు పట్టాలి ఇస్తామని వాగ్దానం చేసిన అధికారులు ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటికైనా మంత్రి లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. లేనిచో ఇళ్ల స్థలాల కోసం ఇళ్ల పట్టాల కోసం పేద ప్రజలందరినీ సమీకరించి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షులు జి.అజయ్ కుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు చిట్టేల సీతారామాంజ నేయులు మాట్లాడారు. అనంతరం అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసినారు. కొండేటి ఏసుమణి అధ్యక్షులుగా, గొట్టిముక్కల లీలావతి కార్యదర్శిగా, జి.నాగలక్ష్మి ఉపాధ్యక్షులుగా ఏ తనూజ సహాయ కార్యదర్శిగా మరో ఐదుగురు తోటి నూతన కమిటీని ఎన్నికున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపిడివో శిల్ప, సిబ్బంది

ప్రజలు అప్రమత్తతతో ఉండాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని కృష్ణానదీ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కానూరి శిల్పా తెలిపారు. భారీ వర్షాల కారణంగా కృష్ణానదిలోకి ఎగువ నుంచి పెద్దఎత్తున నీరు వస్తున్నందున నదిలోకి దిగడం ప్రమాదకరమన్నారు. వర్షాల వల్ల జ్వరాలు, డయేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

నియోజక వర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కార్యాలయ నెంబర్ 9959659059కు వాట్సాఫ్ మెస్సేజ్ ద్వారా తెలియజేసే అవకాశం ఉందని ఎంపిడివో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు.

మత్స్యక్షేత్రాన్ని సందర్శించిన అధికారి కిరణ్

మత్స్య సంపద సృష్టికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - పొన్నూరు

మత్స్య సంపద సృష్టికి, కృషికి ప్రభుత్వము కృషి చేస్తుందని గుంటూరు జిల్లా మత్స్యశాఖ అధికారి పి.ఎన్ . కిరణ్ కుమార్ తెలిపారు. నిడుబ్రోలు మత్స్య క్షేత్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ తొట్టెల్లో పెంచుతున్న స్పాన్ చేప పిల్లలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మొత్తం 45 తొట్టెల్లో 62 లక్షల చిరు చేపపిల్లలను పెంచుతున్నామన్నారు. 80 నుంచి 100 మిల్లీమీటర్ల సైజుకు వచ్చాక నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వీటిని ప్రకాశం బ్యారేజ్‌లో విడుదల చేస్తామన్నారు. మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ అదనపు సంచాలకులు ఎస్. అంజలి ఆదేశాల ప్రకారం ల్యాబులు బలోపేతం చేసి నిపుణులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అభివఅద్ధి అధికారి మొహమ్మద్ జైలుల్లా ఖాన్, వి ఎఫ్ ఏ శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తాడేపల్లిలో జాషువా జయంతి సభ

ప్రజాశక్తి- తాడేపల్లి

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి సభ ఆదివారం సాయంత్రం స్థానిక ముగ్గురోడ్డులో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం తాడేపల్లిలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ దళితులపై శతాబ్దాలుగా కొనసాగుతున్న కులవివక్షను కవిత్వం ద్వారా బహిర్గతం చేసిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు. 'గబ్బిలం' కావ్యంలో ప్రతిపాదించిన సమానత్వం, న్యాయం, మానవ గౌరవం నేటికీ స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ఇటీవల రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలు సమాజంలో విస్తృత ఆందోళనకు దారి తీశాయన్నారు. ఈ వ్యాఖ్యలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజ్యాంగంలో కల్పించిన సమానత్వ హక్కు (ఆర్టికల్ 14), హింసనుండి రక్షణ (ఆర్టికల్ 17), సామాజిక న్యాయం సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని భావిస్తున్నట్లు తెలిపారు. హైకోర్ట్ చేసిన వ్యాఖ్యలనుతి రిగి పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బూరగ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జన్నకూటి నవీన్ ప్రకాష్, కోటా బాబూరావు, దర్శనపు విజయ్ బాబు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన శివాలయం

ప్రజాశక్తి-పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భ్రమరాంబ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం మహాలక్ష్మి దేవి అలంకరణ కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ,పారిశుధ్యం,మంచినీటి వసతులను దేవస్థాన ఉప కమిషనర్ గోగినేని లీల ప్రసాద్, ఆలయ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షించారు.

ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లకు అరుదైన గుర్తింపు

ప్రపంచ ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఏడుగురు ఎంపిక - అమెరికాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ వెల్లడి

ఎంపికైన ప్రొఫెసర్లతో వైస్‌ఛాన్స్‌లర్ సతీష్ కుమార్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ఏడుగురు ప్రొఫెసర్లకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. అమెరికాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ఈ ఏడు జరిపిన ప్రత్యేక సర్వేలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 2 శాతం ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాలో వీరికి చోటు దక్కినట్లు ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పేర్కొంది. పరిశోధనల పరంగా ప్రపంచ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లను తన సర్వే ద్వారా స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ఎంపిక చేస్తోంది. ఈ ఏడాది ప్రముఖ పబ్లిషర్ ఎల్సీవియర్ తో కలిసి ఈ ప్రత్యేక సర్వేను పూర్తి చేసిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచ ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎస్ఆర్ఎంకి చెందిన ఏడుగురు ప్రొఫెసర్లను ఎంపిక చేసింది. 2025 సంవత్సరానికి గాను ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ కి చెందిన డాక్టర్ రంగభావ్యం సెల్వసెంబియన్, డాక్టర్ రణధీర్ కుమార్, డాక్టర్ కార్తీక్ రాజేంద్రన్, డాక్టర్ క్షీరసాగర్ సాహు, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ ప్రభుజిత మహాపాత్ర, డాక్టర్ సింటూ భూనియాలు ఎంపికైన 2 శాతం ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాలో ఉన్నారు. శుక్రవారం ప్రత్యేక అభివందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని సత్కరించింది. ఇన్ ఇన్ఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు పంకజ్, శివరంగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్లు కేటాయిస్తున్న అధికారులు

రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనుమాక (జరీబు, మెట్ట), మల్కాపురం (ప్రత్యామ్నాయ ప్లాట్లు) గ్రామాల రైతులకు శుక్రవారం విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో ఈ- లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 41 నివాస ప్లాట్లు కాగా 36 వాణిజ్య ప్లాట్లు, 20 ప్రత్యామ్నాయ ప్లాట్లను 56 మంది రైతులు, భూయజమానులకు ఈ- లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఈ- లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్ల కేయయింపుకు ముందు ట్రైల్ రన్ నిర్వహించిన అనంతరం ప్రత్యక్ష లాటరీ ప్రక్రియ చేపట్టారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ ఎస్.వి.బి. వసంతరాయుడు మాట్లాడారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము చెల్లించ వలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.జి.చిన్నికృష్ణ, బి.సాయి శ్రీనివాసనాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వివిఐటియూలో ముగిసిన "ఇన్నోవాహ్యాక్ 2కే25" హ్యాకథాన్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నందు (ఐయూసిఈఈ) ఇండో యూనివర్సల్ కొలాబరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో 24గంటలు నిర్విరామంగా నిర్వహించిన "ఇన్నోవాహ్యాక్ 2కె25" జాతీయస్థాయి హ్యాక్ థాన్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాకు చెందిన నార్తన్ ఐయోవా స్టేట్ యూనివర్శిట్ ప్రొఫెసర్ పి.నాగేశ్వరరావు, వివిఐటియూ రిజిస్ట్రార్ డా.వై.మల్లికార్జునరెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందించారు. 14 కళాశాలలకు చెందిన 361 మంది విద్యార్థిని, విద్యార్థులు 52 బృందాలుగా పాల్గొన్నారు. విద్యార్థులు వారి బృందాలకు అందించిన స్మార్ట్ ఫార్మింగ్, వేస్ట్ మేనేజ్ మెంట్, స్మార్ట్ ఎనర్జీ, సోలార్ పవర్ మానిటరింగ్ వంటి అంశాలకు కృత్రిమేధను వినియోగించి పరిష్కారాలను కనుగొన్నారు. ఈ హ్యాకథాన్

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రొఫెసర్లు,

నందు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికతో భూసారం మరియు తేమ మోతాదును తెలుసుకునే విధంగా నమూనా రూపొందించిన డీబగ్ థగ్స్ బఅందం మొదటి బహుమతి గెలుపొందింది. ప్రొఫెసర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని, వ్యవస్థాపకత వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిఐటియూ డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్, హ్యాకథాన్ సమన్వయకర్త కె.ఎస్.వివేక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శానిటరీ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు శుక్రవారం 4వ శానిటరీ డివిజన్ కార్యాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు శాతాన్ని, కార్యాలయంలో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. సానిటరీ సిబ్బందికి విధి నిర్వహణపై పలు సూచనలు చేశారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ విషయంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. తదుపరి పట్టణంలో పలు వ్యాపార కూడళ్లను పరిశీలించి, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టాలని చెప్పారు. తప్పనిసరిగా డస్ట్ బిన్ ఉపయోగించాలని, వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు అందించాలని చెప్పారు. ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.అనుపమ, సానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడితే విజయం తథ్యం

ప్రజాశక్తి - దుగ్గిరాల

కౌసర్

పట్టు విడవకుండా పడ్డ కష్టం ఫలితాన్ని ఇచ్చిందని మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకం పొందిన యువతి భావోద్వేగానికి గురైనది. స్థానిక ముర్తుజా నగర్ కు చెందిన షేక్ షాహిద్ కౌసర్ 20 18 డిఎస్సి లో అరమార్కుతో విజయానికి దూరమైనది. 20 25 మెగా డీఎస్సీలో ఎస్‌జిటి తెలుగులో 37వ ర్యాంకు ఉర్దూలో తొమ్మిదో ర్యాంకు సాధించి గురువారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నది. తనతల్లి తండ్రి ప్రోత్సాహానికి తోడు తన భర్త బషీరుద్దీన్ ప్రోత్సహించారని తెలిపినది.

చంద్రబాబు, జగన్‌కు పోలికెక్కడ? : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో సంపద సృష్టి, పెట్టుబడులు, పరిశ్రమల ఆకర్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైకాపా అధ్యక్షుడు జగన్ పోలికే లేదని వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధి, 2019-24 మధ్య జగన్ చేసిన అరాచకాలే అందుకు నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు సైబరాబాద్‌ను నిర్మిస్తే 30లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. దోపిడీ వేధింపులు తప్ప మరేం పట్టని జగన్ రాష్ట్రంలో ఉన్న అమర్‌రాజా, లూలూ వంటి సంస్థల్ని తరిమేసి ఉన్న ఉద్యోగాలు లేకుండా చేశారని మండిపడ్డారు. శుక్రవారం శాసనసభలో పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రమైన నెంబర్-1గా అభి వృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలని, తద్వారా ఉద్యోగాలు, పరిశ్రమల ఆదాయాల నుంచి పన్నుల రూపంలో తిరిగి ప్రభుత్వానికి రాబడి వస్తుందన్నారు. జగన్ ఏటా డీఎస్సీ అని అయి దేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రానున్న 15, 20 ఏళ్లు ఎన్డీయే ప్రభుత్వం కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

గణిత ఉపాధ్యాయుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - వినుకొండ

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న ప్రకాష్

బొల్లాపల్లి మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న ఏకేవీ ప్రకాష్, గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో షెపర్డ్ థియోలాజికల్ సెమినరీ వారి ద్వారా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. విద్యారంగంలోనే కాకుండా ఆధ్యాత్మిక సేవా రంగంలోనూ ప్రకాష్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేసినట్లు సెమినరీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని బ్యూల హోసన్న అభినందిస్తూ సమాజానికి ఇటువంటి ఉపాధ్యాయులు అవసరం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-ఈపూరు

సిబ్బందితో మాట్లాడుతున్న హనుమకుమార్

వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి హనుమ కుమార్ అన్నారు. మండలం లోని ఎ ముప్పాళ్ళ,కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, వ్యాక్సినేషన్ వివరాలను పరిశీలించారు. జ్వర పీడితులు అధికంగా ఉన్నారని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

ప్రజాశక్తి - వినుకొండ

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీతో గుడిమెట్ల శార సరోజిని అధ్యక్ష తన మహిళలకి విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి శివనాగ మల్లారెడ్డి టిడిపి నాయ కులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి, పొడి హానికర చెత్త వేరు చేయువిధానం గురించి తెలియపరిచారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్దలు కొండ్రు ఏసోబు అసిస్ట్ ఆర్గనైజర్ అంగన్వాడి ఆశ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువులు, పురుగుమందుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని పరిధిలోని ఎరువులు, పురుగు మందుల షాపులను, ట్రాన్స్‌పోర్టు క్యాలయాలను వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రవికుమార్ మండలవ్యవసా యాధికారి జి.వరలక్ష్మి, బొల్లాపల్లి, ఈపూరు మండల వ్యవసాయాధికారులు అంకారావు, రామారావు తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఎరువులు, పురుగుమందుల డీలర్లు అనాథ రైజ్డ్‌గా, సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా పురుగు మందులు విక్రయించవద్దనీ, పి.సీలలో వేరే జిల్లాలకు విక్రయించడానికి పర్మిషన్ ఉన్న డీలర్లు వేరే జిల్లాలకు పురుగు మందులను విక్రయించ వచ్చనీ, డీలర్లందరూ స్టాక్‌బోర్డు, ప్రైస్‌బోర్డు, లైసెన్సును కనిపించే విధంగా ప్రదర్శించాలనీ, ఎరువులు, పురుగు మందుల రిజిస్టర్లు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రిజిష్టరు పరిశీలిస్తున్న అధికారి

ప్రజాశక్తి - నకరికల్లు

ఎరువుల షాపులలో యూరియా ఎమ్మార్పీకి మించి అమ్మితే వారిపై ఎఫ్‌సిఓ 1985 చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు హెచ్చరించారు. మండలంలోని చల్లగుండ్ల నకరికల్లు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. సోర్స్ ఆఫ్‌సప్లై, బిల్ బుక్స్, ఐఎఫ్‌ఎంఎస్ స్టాక్‌రిపోర్ట్‌లను పరిశీలించారు. అనం తరం యూరియా ఎరువుల నిల్వలను పరిశీలించారు. కార్య క్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి దేవదాసు, డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ఎమ్మెల్యే బాలకృష్ణ క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అసెంబ్లీలో కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని వైసిపి పల్నాడుజిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడిన తీరు సరికాదన్నారు. అసెంబ్లీలోకి వెళ్లే ప్రజా ప్రతి నిధులకు బ్రీత్ ఎనలైజర్ పెట్టాల్సి ఉందనిపిస్తుందన్నారు. అనుచిత వ్యాఖ్యలు అసెంబ్లీ రికార్డు నుండి తొలగించాలన్నారు. చిరంజీవిని జగన్మోహన్‌రెడ్డి దంపతులు సాదరంగా ఆహ్వానించి ఆతిథ్యం ఇచ్చారనీ, సినీ ఇండస్ట్రీలో సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని జగన్మోహన్‌రెడ్డి మెగాస్టార్ చిరంజీవితో పాటు వచ్చిన నటులకు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. పల్నాడు జిల్లా యూత్‌విభాగం అధ్యక్షులు కె.శ్రీకాంత్, విద్యార్థి విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.ఆకాష్ కుమార్, రొంపిచర్ల మండలం వైసిపి కన్వీనర్ కురుగుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పి. వెంకట్రావు, మాజీ ఎంపిపి తన్నీరు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు షేక్. కరీముల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకోటి, కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, వైసీపీనాయకులు, సీనియర్ న్యాయవాది చిట్టా విజయభాష్కరరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. కైకలూరి శాసన సభ్యులు కామినేని శ్రీనివాసరావు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తామున్నది శాసనసభని మరచి పోయినట్లు ఉన్నారన్నారు. కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సినీ ప్రముఖులను నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలిచి అవమానించాడనీ, వారిలో నటుడు చిరం జీవి కూడా ఉన్నారని, అయన హయాంలో సినీరంగం అభివృద్ధి కుంటుపడిందని వైఎస్ జగన్‌పై వ్యక్తి గత దూషణకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఇది అత్యంత విచారకరమని పేర్కొన్నారు.

సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

మున్సిపల్ కమిషనర్, డిసిటిఓ శేషగిరిరావు

ప్రజాశక్తి - మాచర్ల

సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ దూళిపాళ్ళ వేణుబాబు, డిసిటికి శేషగిరిరావు సూచించారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శుక్రవారం సాయంత్రం వ్యాపారులు, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బందితో జిఎస్టి టి2.0పై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో కమిషనర్ దూళిపాళ్ళ వేణుబాబు, డిసిటిఓ శేషగిరిరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు జిఎస్టి 2.0 పేరిట 4 రకాల పన్ను స్లాబ్‌లను రెండు రకాలుగా కుదించినట్లు వివరించారు.దీని వలన సగటున ప్రతి కుటుంబానికి నెలకు రూ 1,000లు ఆదా ఆవుతుందన్నారు.

మాట్లాడుతున్న డిసిటిఓ శేషగిరిరావు

దీనిపై ప్రజలకు ఆవగాహన కల్పించేందుకు డ్వాక్రా మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తారన్నారు. వ్యాపార సంఘాల నాయకులు తుమ్మెపల్లి సాంబశివరావు, జి. రామమూర్తి, దేవకి వెంకటశేష పుల్లారావు, కుతూట్ల శ్రీనివాసరావు, చుండూరి నరసింహరావు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంటు సీజ్

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల పరిషత్ పరిధిలోని గ్రామాలలోని వివిధ తాగునీటి ఆరోప్లాంట్ 21, 22 తేదీలలో తీసిన వాటర్ శాంపిల్‌ని పరీక్షల నిమిత్తం పంపారు. ఇందులో ఎంపిఎన్ కోలీ ఫామ్ బ్యాక్టీరియా శాతం ఎక్కువగా ఉందని తెలియడంతో పంచాయతీ అధికారులు ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్‌ను సీజ్ చేశారు. సంబంధిత నివేదికలను గుంటూరు జిల్లా అధికారులకు పంపించారు. ఇన్చార్జి ఎంపీడీవో రవిబాబు, ఇన్చార్జి ఇఓఆర్‌డి వెంకటేశ్వరరావు, సంబంధిత పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు ప్లాంట్ నీళ్లను ఉపయోగించవద్దని తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్, డ్రైవర్స్ కాలనీ యుపిహెచ్‌సి పరిధిలో ఈరోజు స్వస్థనారి స్వ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. పెద్ద ఎత్తున ప్రజలు ఈ వైద్య శిబిరానికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు పొందారు. మందులు అందజేశారు.వివిధ విభాగాల చెందిన వైద్యులచే మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ మానస మంజరి తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈశ్వర్ నాయుడు, వల్లూరి శివరామకష్ణ, రనజిత్ జెన, గిరినాగ కిషోర్, వీరదాస్ సుధాకర్, దారదాస్, తోటకూర వెంకన్న, చాంద్బాషా, అక్బర్, అంబటి తిరుపతరావు, బురగా వెంకటేశ్వరరావు, వేముల దుర్గారావు పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో చిన్న పిల్లల వైద్యులు,

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చెవి ముక్కు గొంతు వైద్యులు, చర్మవ్యాధుల నిపుణులు, కంటి సంబంధ వైద్యులు, స్త్రీల వైద్యులు, మానసిక వైద్యులు దంత వైద్యులు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్‌లు శ్రీమన్నారా యణ, సుధీర్, శంకర్‌రావు శ్రీలక్ష్మి, యుపిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. దాదాపుగా 300 మంది పైగా రోగులని పరీక్షించి ఉచిత మందులు ఇచ్చి తగిన సూచనలు ఇచ్చారు.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

2 వరకు రుణ మేళా

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని లోక కళ్యాణ మేళలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సి పల్ కార్యాలయంలో వీధి వ్యాపారుల రుణ మేళా చేపట్టారు. వీధి వ్యాపారులకు అందు బాటులో ఉన్న రుణపథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల పురపాలక కమిషనర్ డి. వేణుబాబు పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు లోన్ మేళా నిర్వహించబడుతుందని చెప్పారు. చిరు వ్యాపారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు మేనేజర్లు, సీఓలు పాల్గొని వీధి వ్యాపారులకు రుణ పథకాలు, అర్హత ప్రమాణాలు, వడ్డీ రహిత సౌకర్యాలపై వివరాలు తెలియజేశారు.

నేడు పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పల్నాడు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం శనివారం సంఘ భవనంలో జరుగుతుందని సంఘం జాయింట్ సెక్రెటరీ పచ్చల నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షులు మానం సుబ్బారావు అధ్యక్షతన జరుగనున్న సమావేశంలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని పేర్కొన్నారు. సంఘం కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

అభివృద్ధివైపు యువత అడుగులు

ప్రజాశక్తి - పెదకాకాని

యువత తమకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని పెదకాకాని వై.జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన. కె పి క్రాకర్స్ షాపును శుక్ర వారం శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, చిలకలూరి పేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. వారిరువురు మాట్లాడుతూ ప్రతి యువకుడు ఉన్నత స్థాయికి ఎదగాలని కూటమి ప్రభుత్వం ఆశిస్తుందని దానికి అనుగుణంగా నేటి యువత పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ క్రాకర్స్ నిర్వాహకులు కాకుమాను వెంకట్, టిడిపి మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరు గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. స్థానిక షాది ఖానాలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ప్రజలకు వివిధ రంగాలకు చెందిన డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంగళగిరి ఎయిమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వివిధ రంగాల నిపుణులు ఈ వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు. స్వస్థనారి సశాక్త పరివారం కార్యక్రమంలో భాగంగా మెగామెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఈ క్యాంపు నిర్వహించనున్నారు. చిలువూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ సర్పంచ్ చిలువూరు మాణిక్యం ఎంపిటీసీ రోజా మరియమ్మ గ్రామ కార్యదర్శి ఎం శరత్ డాక్టర్ ఇజాజ అబ్దుల్ రెహమాన్ మరియు డాక్టర్ ఇందిరా పాల్గొన్నారు.

ప్రాతూరులో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, మంగళగిరి బీసీ సంఘ కార్యాలయంలో నివాళులు, పొన్నూరులో నివాళులర్పిస్తున్న మహిళలు

గొప్ప పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు అభ్యుదయ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాతూరులో ఘనంగా జరిగాయి. ఐలమ్మ చిత్రపటానికి అభ్యుదయ రజక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు దావులూరి శ్రీనివాసరావు పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అభ్యుదయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లూరు మధుసూదనరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాటం మరువలేనిదని అన్నారు. అనంతరం అభ్యుదయ రజక సంఘం జిల్లా అధ్యక్షులు దావులూరి శ్రీనివాసరావు ఐలమ్మ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి నాగేశ్వరరావు, అంగలకుదురు సురేష్, బాలసుబ్రమణ్యం, పామర్తి కోటేశ్వరరావు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

స్థానిక 25వ వార్డు ఇందిరా గిరిజన కాలనీలో ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పి.లక్ష్మి అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పొన్నూరు పట్టణ అధ్యక్షురాలు రావూరి సుగుణ మాట్లాడుతూ తెలంగాణలో నిజాం నిరంకు చెప్పాల కు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విభక్తి కోసం పోరాడిన వీరవనిత చిట్యాల ఐలమ్మ అని అన్నారు ఐలమ్మ స్ఫూర్తితో నేటి మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు కోరారు. కార్యక్రమంలో చెంచమ్మ, కోటేశ్వరమ్మ, పోలమ్మ, పద్మ, కోటేశ్వరమ్మ, రమణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం పోరాడిన యోధురాలు చిట్యాల ఐలమ్మ అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐలమ్మ 130వ జయంతి వేడుకలు నిర్వహించారు. కేసన మాట్లాడుతూ సాయుధ పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, మంగళగిరి నగర మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మి, బీసీస్టడీ సర్కిల్ రాష్ట్ర అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగులు వై.రామకృష్ణ, సూరిబాబు, శ్యామ్, శ్రీనివాస్, రమేష్, పి.పురుషోత్తం, ఓ.రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, అశోక్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

లమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రజక చెరువు వద్ద ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహానికి టిడిపి, వైసిపి నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. టిడిపి పట్టణాధ్యక్షులు మొహమ్మద్ ఖుద్దూస్, వైసిపి నాయకులు అక్కిదాసు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరురాలు షేక్ ఖాశింబి (67) గురువారం మధ్యాహ్నం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమెకు భర్త, ముగ్గురు కుమారులు ఉన్నారు. 2006లో సిపిఎం నిర్వహించిన భూ పోరాట కేంద్రంలో ఖాశింబి ఇల్లు వేసుకుని , సిపిఎం చేసే కార్యక్రమాల పట్ల ఆకర్షితురాలై సభ్యురాలిగా చేరారు. అనారోగ్యం దృష్ట్యా కొంతకాలంగా ఆమె ఇంటికే పరిమిత మైంది. ఆమె మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, మండల నాయకులు నల్లపు కిషోర్‌బాబు, వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు షేక్ పాపా సాహెబ్, శాఖ కార్యదర్శి గుడిసె శ్రీనివాసరావు ఆమె మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక మారిసుపేట పినపాడులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మలేరియా విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని వార్డు కౌన్సిలర్ షేక్ ఇస్మాయిల్ ప్రారంభించారు. ఇంటింటిని సందర్శించి దోమల లార్వాలు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను తొలగించాలని చెప్పారు. వైద్యాధికారులు డాక్టర్ పి.హనోక్ బాబు, డాక్టర్ వి.ప్రియాంక మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సిహెచ్.ప్రభాకరరెడ్డి, ఎస్.ఉమాకాంత్, సిడిపిఓ పి.విజయ గౌరీ, డిపిఎమ్ఓ జంగం శ్యామ్, హెచ్ఇఓ బాలచంద్రమౌళి, వంగల పున్నారెడ్డి, ఎస్.హెచ్ఐ జి. రవికుమార్, డి.శ్రీనివాసరావు, టి.శివరామప్రసాద్ పాల్గొన్నారు.

మహాలక్ష్మిగా అఖిలాండేశ్వరి అమ్మవారు

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక స్టేషన్ రోడ్డులోని శ్రీ అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహాలక్ష్మిగా అమ్మవారు శుక్రవారం దర్శనమిచ్చారు. అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించి, కుంకుమ పూజలు నిర్వహించారు. టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, శ్రీమతి పద్మలత దంపతులు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, డాక్టర్ గిరిజ హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

ఆర్వో ప్లాంట్లను పరిశీలించిన అడిషనల్ కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

నీటి కాలుష్యం వలన అతిసార, కలరా వ్యాధులు సోకడంతో శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల మంగళగిరి పట్టణంలోని ఆర్వో ప్లాంట్లను పరిశీలించారు. కలుషిత నీటి ద్వారా వ్యాధులు సోకకుండా నీటినికలుషిత ప్లాంట్ల యజమానులు ప్రతిరోజు ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాలని కోరారు. పట్నంలో జిఆర్ స్కూల్, పప్పుల మిల్ సెంటర్లోని వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసు కున్నారు. పట్టణంలో 150 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదోనని కొన్ని ప్లాంట్ల నీటిని పరీక్ష చేయించేందుకు శాంపిల్స్ పంపించినట్లు తెలిపారు. మిగిలిన వాటికి నోటీసులు జారీ చేశామన్నారు.

ఆర్వో ప్లాంట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్

ఓజోన్ పొర రక్షణలో ప్రజల పాత్ర కీలకం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కాలుష్యం కారణంగా ఓజోన్ పొర నాణ్యత తగ్గటం వలన ఆరోగ్యానికి, పర్యావరణానికి, జీవవైవిధ్యానికి ప్రతికూలంగా మారి సమస్త జీవరాశుల మనుగడే ప్రమాదంలో ఉందని, దీని పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకమని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈసీఈ విభాగం వాలంటీర్లు “ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర” అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఓజోన్ పొర నాణ్యత తగ్గటం వలన ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి అతివృష్టి, అనావృష్టి కారణంగా జీవన విధానం తీవ్రమైన ఒడిదుడుకులకు గురవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఐ.గోవర్ధని తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని శ్రీ పోలయ్య వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు పూర్వ విద్యార్థుల కమిటీ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గాదె పిచ్చి రెడ్డి, తులాబంధుల తాతయ్య, అధ్యక్షుడిగా ఈమని ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులుగా మధిర శేషయ్య,కొండా వాణీ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నంబూరు నాగేశ్వరావు, కోశాధికారిగా శంకర రావు, కార్యదర్శులుగా సయ్యద్ కాజా మొయినుద్దీన్, వల్లభాపురపు రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, వనమా రాజమన్నారు, ఆత్మకూరి ధర్మారెడ్డి, కోడూరు శామ్యూల్, దొంతి రెడ్డి భూపాల్ రెడ్డి, భీమవరపు రవిచంద్ర రెడ్డి ఎన్నికయ్యారు.

ఘనంగా హిందీ దివాస్

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం హిందీ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. సుచరిత మాట్లాడుతూ హిందీ భాష యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తమ యొక్క ఉద్యోగ సాధనలో ఏ విధంగా ఉపయోగపడుతుందని వివరించారు. హిందీ అధ్యాపకుడు క్షీరసాగర్ సందేశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

జెఎంజెలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు దోహదపడతాయని సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక జెఎంజె కళాశాలలో సాయి మంగా వెల్ఫేర్ సొసైటి, మేరా యువభారత్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతు లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ డాక్టర్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రోజి, సొసైటి కార్యదర్శి బి.సుధాకర్, సభ్యులు బమ్మ రామకృష్ణారెడ్డి, ఎం.పూర్ణ, కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ దాసరి విజయలక్ష్మి, హైకోర్టు న్యాయవాది వింజమూరి ప్రసాద్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మార్కండేయులు, వనజ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని పరిశీలించిన రిజిస్ట్రేషన్ శాఖ కమిసనర్

ఓటిపి విధానంతోనే ఆస్తులకు సెక్యూరిటీ

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రవేశ పెట్టిన ఓటిపి విధానం ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట పడుతుందని, ఆస్తులకు భద్రత పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం రిజిస్ట్రేషన్ శాఖలో నూతన విధానంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఒక దస్తావేజు 15 నిమిషాలు పట్టింది. ఈ సందర్భంగా ఓటిపి వృద్ధులకు ఇబ్బందిగా ఉందని విలేకరుల అడగ్గా ఓటిపి సెక్యూరిటీ కదా అన్నారు. కొన్నాళ్ళు చూసిన తర్వాత పరిశీలిద్దామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జిజశ్రీనివాసరావు, జిల్లా రిజిస్ట్రార్ శైలజ , విజయవాడ డిఐజి రవీంద్ర, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కె.బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - మంగళగిరి

మాట్లాడుతున్న వేమారెడ్డి

శాసనసభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను వైఎస్ఆర్‌సిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త డి.వేమారెడ్డి ఖండించారు. శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ ఓ పచ్చి తాగుబోతులా మాట్లాడినట్లుగా ఉందని అన్నారు. కేసుల్లో నుండి తప్పించుకోవడానికి మెడికల్ సర్టిఫికెట్లు పెట్టుకున్నావని విమర్శించారు. ఇకనైనా నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడటం మంచిదని హితవు పలికారు. సమావేశంలో రాష్ట్ర పంచాయితీరాజ్ విభాగ కార్యదర్శి ఫిరోజ్, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి సుధారాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత, నియోజవర్గ బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు రమేష్, నియోజవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్‌తో అనారోగ్యం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జంక్ ఫుడ్‌తో ప్రజలు అనారోగ్యం బారిన పడతారని డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ అన్నారు. కేఎల్‌యులోని సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ ఆక్టివిటీస్ (సిఇఎ) ఆధ్వర్యంలో జంక్ ఫుడ్ ఎఫెక్ట్స్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ వినియోగం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, ఫ్యాటీ లివర్ వంటి శారీరక సమస్యలతో పాటు ఏకాగ్రత లోపం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి మానసిక సమస్యలు కూడా వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇది పిల్లలు, యువతలో తీవ్ర ప్రభావం చూపుతూ, వారి భవిష్యత్తు ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో. వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థుల విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్ పాల్గొన్నారు.

ఎన్నారై కోటా గడువు పెంపు

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2025-26 సంవత్సరానికి ఎన్ఆర్ఐ కోటా కింద వివిధ విభాగాలలో ఎంఎస్సీ, ఎంబీఏ (ఏబీ) / ఎంటెక్, పిహెచ్‌డీ ప్రోగ్రామ్ సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు ఆహ్వానించు తేదీని అక్టోబర్ 24వ తేదీ వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పూర్తి చేసిన దరఖాస్తులను అందజేయాలని కోరారు.

ఎఎన్‌యు పీజీ కోర్సుల ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో పలు పీజీ కోర్సుల ఫలితాలను సిఇ అలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. 2వ సెమిస్టర్లో ఎంఇడి కోర్సు 191మందికి 140మంది, డిపిఇడిలో 228కి 218 మంది, బిపిఇడిలో 307కు 266 మంది, ఎంఏ భరతనాట్యంలో 8కి 8మంది, ఎంఏ కూచిపూడి నృత్యంలో 12కు 12 మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యుయేషన్‌కు అక్టోబరు 13లోగా ఒక్కో పేవరుకు రూ.1860 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రీవాల్యుయేషన్లో ఎంబిఏ మొదటి సెమిస్టర్లో 93కి 52 మంది, ఎంబిఏ ఐబిఎన్ 6కు 4మంది, ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ 4వ సెమిస్టర్ లో ఇద్దరులో ఒకరు ఉత్తీర్ణులయ్యారు.

నేడు,రేపు జొమాటో కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న క్రాంతిరణదేవ్

జొమాటో సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు, రేపు నిర్వహించనున్న సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ.క్రాంతిరణదేవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో జొమాటో కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో క్రాంతిరణదేవ్ మాట్లాడుతూ జూన్‌లో ఐదు రోజుల సమ్మె సందర్భంగా యాజమాన్యం సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిందన్నారు. రెండు నెలల తర్వాత హామీకి భిన్నంగా ఇన్సెంటీవ్‌లు, పేఔట్‌లు తగ్గించారని, ఆర్డర్స్ శ్లాబ్‌లలో మార్పులు చేయటం వంటి నిర్ణయాలు కార్మికులకు నష్టం కలిగే విధంగా నిర్ణయం చేశారన్నారు. గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, కార్మిక శాఖ వద్ద చర్చలకు యాజమాన్యం ఎలాంటి చొరవా చూపట్లేదన్నారు. గత్యంతరం లేక శని, ఆదివారాలు సమ్మె చేయాలని నిర్ణయించామని చెప్పారు. యూనియన్ గౌరవాధ్యక్షులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ జొమాటో కార్మికులు ఒకవైపు పెరిగిన పెట్రోల్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, కరెంటు బిల్లుతో ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలు పరిష్కరించకుండా ఇస్తున్న ఇన్సెంటీవ్‌లు, పేఔట్‌లు కూడా తగ్గించటం దారుణం అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణరావు మాట్లాడుతూ జొమాటో కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో జొమాటో కార్మికులు నరసింహారావు, వాల్మీకి, వెంకట్, బి.నాగేశ్వరరావు, శివ, లక్ష్మినారాయణ, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వారధి పోటీల్లో సత్తా చాటాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను అభినందిస్తున్న ఉర్దూ డిఐ

గుంటూరులోని స్థానిక పరీక్షా భవన్ లో నిన్న జరిగిన జిల్లాస్థాయి వారధి పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను, గైడ్ టీచర్లను ఉర్దూ డిఐ ఖాసిం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 16 నుండి జరిగే రాష్ట్రస్థాయి వారధి పోటీలకు జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు సిద్ధంగా ఉండాలని కోరారు. తాము ఎంచుకన్న టాపిక్‌లను, మెరుగుపరుచుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్.గౌసుల్‌మీరా, ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, రీసోర్స్ పర్సన్‌లు అన్నారావు, ప్రసాదరావు, రామారావు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.వ్యాసరచనలో వట్టిచెరుకూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జె.హేమలత, నూతక్కి హైస్కూల్ విద్యార్థి తేజశ్రీ, వక్తృత్వంలో ఎంటిఎంసి హైస్కూల్ విద్యార్థిని వి.మాధురి మొదటి స్థానంలో మాచవరం హైస్కూల్ విద్యార్థి బేబీ సుప్రియ, అమర్నాత్ ద్వితీయ స్తానంలో నిలిచారు.

నాట్కో క్రాప్ నూతన ఉత్పాదనలు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ఉత్పాదనలు విడుదల చేస్తున్న రాజేష్ తదితరులు

నాట్కో క్రాప్ హెల్త్ సైన్సెస్ కంపెనీ రూపొందించిన నూతన ఉత్పాదనలు నయానట్, అట్మాస్, అస్టార్‌లను శుక్రవారం మార్కెట్లోకి విడుదల చేశారు. స్థానిక బృందాన్ గార్డెన్స్‌లోని ఓ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేస్ చెబియం మాటాడుతూ నయానట్ వివిధ పంటలలో పురుగు మందుల నియంత్రణ సమర్ధవంతంగా అందించటానికి రూపొందించినట్లు చెప్పారు. మిరప పంటకు తామర పురుగుల నుండి రక్షణ అందిస్తుందని, మొక్కలు బెట్ట నుండి తప్పించుకుంటాయని చెప్పారు. సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ ఎస్.నర్సయ్య మాట్లాడుతూ అట్మాస్ కొత్తరకం కీటక నాశిని అని, రసం పీల్చే పురుగుల్ని, కొరికి తినే పురుగుల్ని ప్రత్తి, మిర్చి, ఇతర కాయగూరల పంటల్లో దీన్ని ఉపయోగించొచ్చని చెప్పారు. నీటిలో కరిగిపోయి పిచికారీకి అనుకూలంగా ఉంటుందన్నారు. సౌత్ కోస్టల్ సేల్స్ సీనియర్ ఆర్‌బిఎం ఇ.నాగిరెడ్డి మాట్లాడుతూ అస్టార్ ప్రత్యేక విత్తన శుద్దికి, పిచికారీకి అనుకూలంగా ఉంటుందన్నారు. వరి, ఇతర పంటలలో కొరికి నమిలితినే పురుగులకు ప్రారంభ దశలో పంట రక్షణకు బలమైన వేర్లు, తొలిదశ పంట శక్తిని పెంచుతుందని చెప్పారు. కార్యక్రమంలో సైత్ స్టోర్ ఏఎంఎం గోపు అజయ్‌రెడ్డి మాట్లాడుతూ ఇవి అదిక దిగుబడి, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయన్నారు.

చెస్‌ను పరిచయం చేసింది మనమే

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు

చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని

చెస్ ఆట వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందిస్తుందని, ఇది వినయాన్ని, ఓటమిలో గౌరవాన్ని నేర్పుతుందని, ఈ ఆటను ప్రపంచానికి పరిచయం చేసింది మన దేశమేనని కేంద్ర రూరల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కొనసాగుతున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలను మంత్రి సందర్శించారు. ముందుగా గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబుతో ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాభారతం కాలం నుండి నేటి వరకూ భారతదేశానికి చెస్ క్రీడలో గొప్ప మేధో సంపద, చారిత్రక వారసత్వం ఉందన్నారు. గుప్త వంశం కాలంలో చెస్ ఆవిష్కరించ బడిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఖేలో ఇండియా, ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జాతీయ క్రీడల బిల్లు, ఇవన్నీ భారత క్రీడాకారులు ప్రపంచ వేదికపై విజయం సాధించేందుకు ఉద్దేశించిన చర్యలేనని వెల్లడించారు. ప్రస్తుతం ఇవి ప్రతిపాదనల దశలో ఉన్న పథకాల్లో భాగంగా, జిల్లాలలో చిన్నస్థాయి క్రీడా కేంద్రాలు, రాష్ట్ర రాజధానులలో పెద్ద స్థాయి క్రీడా సముదాయాలు, అలాగే 3-4 నగరాల మధ్య ఒలింపిక్ స్థాయి గ్రాండ్ సెంటర్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. దీనికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి క్రీడా మౌలిక వసతుల కోసం కేటాయించబడు తుందన్నారు. ఈప్రక్రియలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) నుండి ముఖ్యమైన ఆర్థిక మద్దతు అందుతో ందున్నారు. ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా కోనేరు హంపి, ప్రగ్యానంద, విశ్వనాథన్ ఆనంద్ వంటి మేధావులు వెలుగులోకి వచ్చారన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

కిట్స్ కాలేజీలో ముగిసిన హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న కళాశాల చైర్మన్

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నెట్ అఫ్ థింగ్స్‌లో 5 రోజుల పాటు హ్యాకథాన్ మేక్ స్కిల్స్ అధినేత పర్వతనేని మధు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 41 టీమ్స్ పాల్గొని వివిధ అంశాలపై వినూత్నమైన ఆవిష్కరణలను చేశారు. కంపెనీలకు చెందిన జ్యూరీ ప్రతినిధులు లోకేష్ మిలట్రోనిక్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో మరీ ఫౌండర్, పి.ప్రవీణ్‌కుమార్ డిజైన్ ఇంజినీర్ అండ్ ప్రొడక్ట్ ఎక్స్‌పర్ట్స్ ముందు ప్రదర్శించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి హ్యాకథాన్‌లు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేశారు. కార్యక్రమానికి సి ఎస్ ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.రమేష్ అధ్యక్షత వహించగా, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాషువా కవిత్వం సామాజిక సమానతకు సోపానం

మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

జాషువా కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు పివి రమణను సత్కరిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు

అసమానతలు, అస్పృశ్యతలను కవి చక్రవర్తి గుర్రం జాషువా తన కలం ద్వారా చీల్చి చెండాడని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. కార్డ్స్ సంస్థ, దళిత రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంతోష్ నగర్‌లోని ఆర్నాల్డ్ హౌస్ పొల్టోరియంలో దళిత్ ఓపెన్ యూని వర్సిటీ వీసీ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి అధ్యక్షతన జాషువా జయంతి సభ నిర్వహించారు. సభలో నాగార్జునా యూనివర్సిటీ లా కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.సతీష్, దళిత రచయితల సంఘం అధ్యక్షులు కార్యనిర్వాహకులు డాక్టర్ ఎం.స్వర్ణలత, జాషువా కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు పివి. రమణ, డిబిఎఫ్ వ్యవస్థాపకులు వినయ్‌కుమార్, కార్డ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కె.మేరీ ప్రసంగించారు. అనంతరం రచన రంగంలో కె.విల్సన్‌రావు, విద్యలో జె.రాజకుమారికి, కళా రంగంలో జి.జాన్ పాల్‌కు, కవితా సామాజిక సేవా రంగంలో ఎస్.ప్రభాకర్‌కు జాషువా సాహితీ పురస్కారాలను అందించారు. పి.వి. రమణను ఘనంగా సత్కరించారు.

కృపాదాస్‌కు వేద సీడ్స్ అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు


పురస్కారం అందుకుంటున్న కృపాదాస్

రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వి.డి.వి. కృపాదాస్‌కు ఉమ్మడి రాష్ట్రాల సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందించటంపై వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కృపాదాస్ నిబద్ధతకు నిలువుటద్దమని పేర్కొన్నారు. రైతులకు కృపాదాస్ విశేష సేవలు అందిస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కృపాదాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

టిజెపిఎస్ తెలుగు అధ్యాపకునికి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్ సుధీర్‌కుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

స్థానిక టిజెపిఎస్ కాలేజి తెలుగు విభాగం శాఖాదిపతి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్నారు. శారదా ఎడ్యుకేషనల్ సొసైటి ఈనెల 25న హైదరా బాద్‌లో బిర్లా మందిర్‌లో జరిగిన కార్యక్రమం లో తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం చేతులమీదుగా పురస్కారం తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వం శాస్త్రి మాట్లాడుతూ సుధీర్‌కుమార్ గత 15 ఏళ్ల నుండి తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తూ నిర్వహిస్తూ, మాత భాషలో సాహిత్య సేవ చేస్తున్నందుకు పురస్కారం అందజేశా రన్నారు. సుధీర్‌కుమార్‌కు కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్, సెక్రటరీ అండ్ కరస్పాండంట్ కె.వి.బ్రహ్మాం, పీజీ కాలెజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, అభినందనలు తెలియచేశారు.

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌కు 28 అర్జీలు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో రైతులు, వివిధ వర్గాల ప్రజల నుంచి అధికారులకు 38 అర్జీలు అందాయి. భూములకు సంబంధించిన అర్జీలు 23, సామాజిక సంక్షేమం (ఇంజినీరింగ్)3, కాంట్రాక్టర్ల గ్రీవెన్స్ లు 1, ఇన్ఫర్మేషన్ సిస్టమ్ 1 చొప్పున అర్జీలు అందాయని నోడల్ అధికారి పి జయశ్రీ చెప్పారు. అర్జీలను పరిశీలించి సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని ఆమె చెప్పారు.ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్‌డేను వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం శేషిరెడ్డి, పి పద్మావతి, బి శ్రీనివాస నాయక్, జి భీమారావు, కె ఎస్ భా గ్యరేఖ, ఎం శేషిరెడ్డి, జోనల్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ మధుసూధనరావు, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.